

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 345 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 11, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## రాష్ట్ర సాధన గేయం.. రాలిపోయింది







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్











గేయ రచయిత మరణం గాయం రేపింది

జయ జయహే తెలంగాణ అంటూ చేయకేతనం ఎగురవేశారు

తెలంగాణ ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన గేయ రచయిత అందెశ్రీ

అందెశ్రీ కలం ముగిసింది గళం మూగబోయింది

తెలంగాణ చరిత్ర ఉన్నంతవరకు అందెశ్రీ గుర్తుండిపోతారు

ప్రభుత్వాలపై తిరుగుబాటు పోరాటాలు చేసిన అందెశ్రీ గేయాలు

చరిత్రకారుల జాబితాలలో అందెశ్రీది మెన్నైన చరిత్ర

నీలిమబ్బులను చీల్చుకొని నింగిలో ఒరిగిన గేయ రచయిత : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్):**

ప్రముఖ జాతీయ గేయ రచయిత అందెశ్రీ అకాల మరణం తీరని లోటని డాక్టర్ బరిగెల శివ మనోవేదనకు గురయ్యారు. దేశం గర్వించే గేయ రచయితల్లో ఒకరైన అందెశ్రీ హఠాత్తుగా కుప్పకూలడం, హఠాన్మరణం పాలవడం ఎంతో బాధించిందని అన్నారు. 1961 జులై 18న సిద్దిపేట జిల్లా రేపర్తిలో జన్మించిన అందెశ్రీ తన 64వ సంవత్సరంలో 10 నవంబర్ 2025న ఉదయం మరణించడం ఎంతో బాధాకరమన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" అనే గీతం రచించిన చరిత్రకారులున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించినందుకు గాను 2025 జూన్ రెండున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ - మిగతా 2లో..

## అక్రమ మొరం దందాకు అడ్డు కట్టలేదు

వర్ధన్నపేట కెనాల్ చుట్టూ బొంద తోడుతున్నారు


మూకుమ్మడి సహకారంతో మొరం దందా నడుపుతున్నారు

కట్టడి చేయాల్సిన అధికారులు దందాలో పాలి భాగస్తులు అవుతున్నారు

ఇరిగేషన్ అధికారులకు పట్టింపు లేదు రెవెన్యూ అధికారులకు చలనం లేదు

వర్ధన్నపేట పోలీస్ అధికారులు ఏం చేస్తున్నట్లు

రాష్ట్రమంతా ఇదే దందా



వర్ధన్నపేట-రాయపర్తి కెనాల్‌లో అక్రమ మొరం దందా బీభత్సం!

దళారులు, జెసిబి యజమానీ పోలీసులతో కుమ్మక్కు ఆరోపణలు

2

### భూకబ్జాదారుల బాంధవుడు ఎస్ఐ

భూకబ్జాదారునికి రక్షణ కవచంలా క్యూ ఎస్ఐ

చీమ చిటిక్కుమంటే చాలు పోలీసులు వాలి పడుతున్నారు

పట్టాదారులను చిత్రహింసలు పెడుతున్న ఎస్ఐ

గజం భూమిలేనోళ్లకు రెండెకరాలు భూమి ధారాధత్వం చేస్తున్నారు

ఎస్ఐ బొజ్జ రవీందర్ దౌర్జన్యం ఇంకెంత కాలం?

పట్టాదారులను అక్రమ కేసులో ఇరికిస్తూ విపరీతంగా బెదిరిస్తున్నాడు

రోడ్డుమీద నడిచిన పోలీసులను పంపిస్తూ కేసులు కట్టిస్తున్నాడు

పట్టాదారులు ఇంట్లోకి వెళ్లి బయటకు రావాలంటేనే గజగజ వణుకుతున్నారు




3

## ఎన్నికల తీరు మారుతుంది

మధ్యంతర ఎన్నికలా... మనీ ఎన్నికలా...

అధికార పార్టీ విపరీతమైన పైస పంచుతున్నారా?

ఓవైపు అభివృద్ధి అంటారు మరోవైపు పైసలు పంచుతారు

అభివృద్ధి చెందిన జూబ్లీహిల్స్‌లో ఓటుకు 5000 చొప్పున రేటు పలుకుతున్నట్లు వినికిడి?

సమాచారం ఏదైనా అధికారం ఉన్నోళ్లదే పలుకుబడి కొనసాగుతుంది

డివిజన్ల వారీగా పైసల పంపుడు కుమ్ముడే కుమ్ముడు...

రాష్ట్రమంతా తుఫాను నష్టంతో అల్లాడుతుంటే ఎవరికీ పట్టింపు లేదు

బై ఎలక్షన్స్‌లో పైసల బండిలు కుప్పల్ కుప్పలు విప్పుతున్నారు

డాక్టర్ బరిగెల శివ






**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్):**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న బై ఎలక్షన్స్‌లో ఓట్లను రాబట్టుకోవడానికి అధికార పార్టీ విపరీతంగా పైసలు పంచుతున్నట్లు సోషల్ మీడియాలో పలు వీడియోలు చక్కర్లు కొడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి చెందిన ప్రాంతంలో ఐదేసి వేల చొప్పున ఒక్కో ఓటుకు డబ్బులు పంచుతున్నారని, కాలనీలవారీగా విభజించుకొని నేతలంతా మఖాం వేసి ఎన్నికల ఖర్చులు అంటూ డబ్బులు పంచుతుండడం ఎన్నికల నియమాలకు విరుద్ధమని తెలిసినప్పటికీ గెలుపే లక్ష్యంగా ప్రజలను ఆకట్టుకోవడానికి చివరకు విలువైన సొమ్మును పంచుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. నిజాయితీగా సాగాల్సిన ఎన్నికలు పైస రూపంతో జరుగుతుండడం గమనిస్తుంటే సాధారణమైన వ్యక్తులు రాజకీయ ఎన్నికల్లో నిలబడి పోటీని తట్టుకోగలరా అంటూ గుర్తు చేశారు. ఇంతటి ప్రజాధనాన్ని వృథాగా ఖర్చు చేస్తూ ఎన్నికల నిర్వహించడం, దానిని ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నామని బహిరంగ సమావేశాల్లో ప్రకటిస్తుండడం చూస్తుంటే రాజకీయ ఎన్నికలు దీనికోసం నిర్వహిస్తున్నారో ఎటు తెలియడం లేదన్నారు. ఓటర్లను ఆకర్షించాలంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని - మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# అక్రమ మొరం దందాకు అడ్డు కట్టలేదు

**వర్ధన్నపేట కెనాల్ చుట్టూ బొంద తోడుతున్నారు**
**మూకుమ్మడి సహకారంతో మొరం దందా నడుపుతున్నారు**
**కట్టడి చేయాల్సిన అధికారులు దందాలో పాలి భాగస్తులు అవుతున్నారు**
**ఇరిగేషన్ అధికారులకు పట్టింపు లేదు రెవెన్యూ అధికారులకు చలనం లేదు**
**వర్ధన్నపేట పోలీస్ అధికారులు ఏం చేస్తున్నట్లు**
**రాష్ట్రమంతా ఇదే దందా**
**వర్ధన్నపేట-రాయపర్తి కెనాల్‌లో అక్రమ మొరం దందా బీభత్సం!**
**దళారులు, జెసిబి యజమానీ పోలీసులతో కుమ్మక్కు ఆరోపణలు**




**వర్ధన్నపేట (జై భీమ్ న్యూస్):**

వర్ధన్నపేట-రాయపర్తి మధ్య కెనాల్ కాలువ వద్ద అక్రమ మొరం తవ్వకాలు ఊపందుకున్నాయి. రాత్రివేళల్లో వరంగల్ వైపు నుండి వచ్చే టిప్పర్ల ద్వారా వందలాది లోడ్ల మొరంను తరలిస్తూ, ఒక్కో టిప్పర్‌కు రూ. 2500 నుండి రూ. 3000 వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు తెలిపారు. కొద్దిమంది దళారులు, స్థానిక జెసిబి యజమానీ, పోలీసు అధికారులతో కుమ్మక్కై ఈ అక్రమ వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ు "ప్రజా ఆస్తి అయిన కెనాల్ కాలువను ధ్వంసం చేస్తూ లంచాలతో బతికే వ్యవస్థ కొనసాగుతోంది" అని మండిపడుతున్నారు. ఇప్పటి వరకు తవ్విన మొరంను వెంటనే పరిశీలించి, దందాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వెంటనే స్పందించి కాలువను కాపాడే చర్యలు ప్రారంభించాలి. ఇకపై మళ్లీ ఇలాంటి అక్రమాలు జరగకుండా బాధ్యులను జైలుకు పంపించాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వర్ధన్నపేట పోలీస్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి అక్రమ మొరం దందాకు సహకరిస్తున్నారని ప్రజల నుండి తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇరిగేషన్, రెవెన్యూ, వర్ధన్నపేట పోలీస్ అంతా ఏకమై అక్రమ దందా యజమానులకు సహకరిస్తున్న అక్రమంగా నడుస్తున్న మొరం దందా ప్రజలకు తీవ్ర అంతరాయాలను కల్పిస్తుండటమే కాకుండా శబ్ద కాలుష్యంతో రాత్రి అనగా పగలనక అక్రమంగా వ్యాపారాలు సాగుతున్నాయని జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ తక్షణమే స్పందించి అక్రమ దందాను తుంచి వేయడమే కాకుండా అట్టి దందాకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అందెశ్రీ మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సంతాపం




**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ హఠాన్మరణం పట్ల వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ సాధన కోసం సాగిన ఉద్యమంలో సాంస్కృతిక పోరాటంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తు చేశారు. అందెశ్రీ తెలంగాణ కోసం చేసిన సాంస్కృతిక పోరాటాన్ని, ఆయనతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ఆత్మను పదాలలో బంధించి ప్రజల హృదయాల్లో నింపిన మహాకవి అందెశ్రీ ఆయనతో నాకు, మా కుటుంబానికి ఉన్న అనుబంధం ఎన్నటికీ మరువలేనిది అని డా. కడియం కావ్య పేర్కొన్నారు. ప్రజా కవిగా అందెశ్రీ ప్రజాకళలకు, ఉద్యమాలకు చేసిన సేవలు మరుపురానివని, వారు లేని లోటు పూడ్చలేనిదని, ప్రజా కళాకారులకు కవులకు మరణం ఉండదనీ, ప్రజాకళలు వర్ధిల్లినంతకాలం ఆయన పేరు అజరామరంగా నిలిచి ఉంటుందని పేర్కొన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు ఎంపీ డా. కడియం కావ్య తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు సద్గతులు కలగాలని భగవంతున్ని ప్రార్థించారు.

# రాష్ట్ర సాధన గేయం రాలిపోయింది

మొదటి పేజీ తరువాయి



సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని అందుకున్నారని అన్నారు. ప్రఖ్యాతిగాంచిన కవులలో ప్రజా కవి కాళోజి నారాయణ, అందెశ్రీ ఇరువూరు సామాజిక ఉద్యమ భావాలల్లోకెళ్లి పుట్టుకొచ్చినోళ్లుగా తెలంగాణ చరిత్రలు చెబుతున్నాయన్నారు. భావంతో కూడిన గేయాలను రచించడంలో ప్రత్యేకతను చాటుకున్నారని అన్నారు. అవార్డులు సాధించడం కన్నా ఆత్మగౌరవంతో బ్రతకాలని జీవించిన గొప్పవాళ్లన్నారు. ఆర్థిక అస్పృశ్యతను అందిపెట్టుకొని జీవించిన గేయ రచయితలు సంపన్నులు సాధించలేని ఘనతను సాధించగలిగారన్నారు. త్యాగాల కోసమే జన్మించిన వాళ్లుగా, త్యాగాల కోసమే జీవించిన వాళ్లుగా నిలిచిపోయిన గేయ రచయితలు సమాజ ఉద్యమ స్ఫూర్తిని ఏకపక్షంగా శాసించారన్నారు.

ఎందరో కవులు, ఎందరో కళాకారులు, ఎందరో రచయితలు, ఎందరో గేయ రచయితలు, ఎందరో ఉద్యమకారులు అందెశ్రీ రచనలను గొప్పతనంగా భావించేవారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమాలను కాకుండా ప్రభుత్వాల దురుసుతనానికి వ్యతిరేకంగా పోరాడిన తీరు "నా భూతో నా భవిష్యత్తు" అన్నారు. తన స్వరం, తన గానం, తన గాంభీర్యం ఉద్యమకారులకు ఊపిరిలా నిలిచిందనలో ఎలాంటి సందేహం లేదన్నారు. తన రచనలతోనే కాకుండా, తన గేయాలతోనే కాకుండా ఉద్యమాలను ప్రత్యేకంగా రచించడంలో తనకు తానే సాటిగా నిలిచిపోయారన్నారు. "జయ జయహే తెలంగాణ" అంటూ తెలంగాణ సస్యశ్యామలాన్ని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తన గేయ రచన అంబుల పొదిలో నుంచి వెలికి తీసి సమాజానికి అంకితం చేయడంలో తన నిస్పష్టమైన అంతర్లీన మేధస్సును బయటకు తెచ్చారన్నారు. నాడు తెలంగాణ ఉద్యమంలో ఒక్కొక్క విద్యార్థి ప్రాణాలు కోల్పోతుంటే అందెశ్రీ రచనలు, అందెశ్రీ ఉద్యమ ప్రణాళికలు రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో ఉపయోగపడ్డాయన్నారు.

ప్రభుత్వాలు గుర్తించినా గుర్తించకపోయినా, సమాజం గుర్తించినా గుర్తించకపోయినా అందెశ్రీ అంటే ఎంతో ప్రత్యేకతను రూపొందించుకున్నారని, ఇంచుమించుగా ఏకలవ్య రచయితలను తలపోసారన్నారు. ముక్కుసూటితనానికి మారుపేరుగా నిలిచిన అందెశ్రీ తన కలం, తన గానం, తన గేయం యావత్ తెలంగాణను ప్రభావితం చేసిందన్నారు. ఆధునిక కవులలో ఒకరైన అందెశ్రీ మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. నేను ఇంతలా ఎదగడానికి జై భీమ్ సంస్థ, పత్రిక, టీవీ రంగాన్ని స్థాపించడానికి బలమైన బీజాలను, పునాదులను అందెశ్రీ కనపరచిన పట్టుదల లోని భావాలను అలవర్చుకోవడం వల్లనే సాధ్యపడిందన్నారు. ఒక కులానికో, ఒక మతానికో, ఒక జాతికో అంతేకాకుండా కొన్ని ప్రభుత్వాలకో వంత పాడడం, వత్తాసు పలకడం తన చరిత్రలోనే లేదని, ఏదైతే తెలుపాలనుకుంటారో దానిని కచ్చితంగా సమాజంలోనికి తీసుకురావడానికి ఎక్కడా వెనుకాడని ఒంటరి పోరాట తత్వం కలిగిన రచయిత యోధునిగా తన సొంత కలం, తన సొంత గేయం, తన సొంత రచనలు ఎప్పుడూ తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమేనన్నారు. పేద వర్గాల కోసం, అగారిన వర్గాల కోసం అలుపెరుగని సాహసాలను ప్రదర్శించిన వీర యోధుడు నేడు మన మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్ర, తెలంగాణ ప్రాంతం బ్రతికున్నంత కాలం అందెశ్రీ పోరాట స్ఫూర్తి, అందెశ్రీ ఆశయ లక్ష్యాలు బ్రతికి ఉంటాయని గర్వంగా చెప్పగలమన్నారు. కులవృత్తులపై కఠినమైన పోరాటాలు చేసిన అందెశ్రీ కుల నిర్మూలన కోసం తనదైన శైలిలో విజృంభించి ప్రత్యేక గేయాలను రచించారన్నారు. ముఖ్యంగా వెనుకబడిన జాతుల సంక్షేమ నిర్మాణం కోసం వందలాది, వేలాది రచనలను రచించిన అందెశ్రీ మొండి పట్టుదలతో కూడిన ఉద్యమ...

## 41వ సీనియర్ ఇంటర్-డిస్ట్రిక్ట్ టెక్వాండో చాంపియన్‌షిప్‌లో వరంగల్ జిల్లాకు గౌరవం




**హైద్రాబాద్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 41వ సీనియర్ ఇంటర్-డిస్ట్రిక్ట్ టెక్వాండో చాంపియన్‌షిప్‌లో వరంగల్ జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాకు గౌరవం తీసుకువచ్చారు. ఈ పోటీల్లో వరంగల్ జట్టు మొత్తం ఒక బంగారు పతకం, మూడు వెండి పతకాలు సాధించింది. పోటీల్లో జి. స్నేహ అబవ్ 73 కేజీ విభాగంలో గోల్డ్ మెడల్, వి. రిషిత అండర్ 58 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్, పి. తరుణ్ అండర్ 80 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్, వి. శ్రీయంశ్ అండర్ 87 కేజీ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు. ఈ టోర్నమెంట్‌ను తెలంగాణ టెక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. అలాగే తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. మల్లారెడ్డి సహకారం అందించారు. ఎస్.ఎం.ఏ టెక్వాండో అకాడమీ ప్రధాన కోచ్ ఎల్లవుల గౌతమ్ యాదవ్ క్రీడాకారులను అభినందిస్తూ, మా క్రీడాకారులు కష్టపడి సాధించిన ఈ విజయాలు భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. బంగారు పతకం గెలుచుకున్న జి. స్నేహ, డిసెంబర్ రెండవ వారం గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న 41వ సీనియర్ నేషనల్ టెక్వాండో చాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్ర తరఫున పాల్గొననున్నారు. వరంగల్ జిల్లా టెక్వాండో క్రీడాకారులు సాధించిన ఈ విజయాలు జిల్లా క్రీడా రంగానికి మరొక మైలురాయిగా నిలిచాయి.

## హన్మకొండ జిల్లాలో భవిత కేంద్రాల కోసం ఫిజియోథెరపిస్టుల దరఖాస్తులు ఆహ్వానం

**హన్మకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సేవలు అందించే భవిత కేంద్రాలలో ఫిజియోథెరపీ సేవలందించేందుకు అర్హత కలిగిన ఫిజియోథెరపిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయి అని జిల్లా అదనపు కలెక్టర్ మరియు ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖాధికారి ఏ. వెంకటరెడ్డి తెలిపారు. జిల్లాలోని పరకాల, శాయంపేట, ఆత్మకూరు, దామెర, వేలేరు, కమలాపూర్, భీమదేవరపల్లి, నడికుడ మండలాల్లో నడుస్తున్న భవిత కేంద్రాల్లో పూర్తిగా తాత్కాలిక పద్ధతిలో పనిచేయుటకు ఫిజియోథెరపీ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు బాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (బీపీటీ) లేదా మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (ఎంపీటీ) అర్హత కలిగి ఉండాలని ఆయన వివరించారు. దరఖాస్తులను 2025 నవంబర్ 13 లోపు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని సమగ్ర శిక్ష విభాగంలో స్వయంగా సమర్పించాలని సూచించారు. అదనపు వివరాలకు సమ్మిళిత విద్య సమన్వయకర్త బద్దం సుదర్శన్ రెడ్డి (మొబైల్ 9603672289)ను సంప్రదించవచ్చని తెలిపారు.


# ఎన్నికల తీరు మారుతుంది

మొదటి పేజీ తరువాయి

ప్రకటించాలి గాని డబ్బులు పంచి ఆకర్షిస్తామనుకోవడం ఎంతటి అవమానకరమైనటువంటి మోసమో తెలంగాణ సమాజం పసిగట్టాలన్నారు. రాష్ట్రంలో పలు జిల్లాలు వర్షపాతం సృష్టించిన బీభత్సానికి లెక్కలేనన్ని కాలనీలు నీట మునిగి ఆస్తి నష్టంతో పాటు ఆర్థికంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విచ్చలవిడిగా నోట్ల కట్టలను ఖర్చు పెట్టడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారులతో పాటు జూబ్లీహిల్స్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు డబ్బుల పంపకాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలమైనారని విమర్శించారు. రాజకీయం అంటేనే పైసా ప్రభావం అని జూబ్లీహిల్స్ ఎన్నికలతో తేలిపోతుందన్నారు. సజావుగా సాగవలసిన మాటల యుద్ధంతో మొదలై పోటీ ప్రచారాలతో సాగుతూ చివరకు పైస పంపకాల కాడ నిలిచిపోయిందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలారా అభివృద్ధి పేరున డబ్బులు తీసుకొని ఓట్లేస్తే ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడమేనని మర్చిపోవద్దన్నారు. ఓట్ల కోసం డబ్బులు తీసుకొని నాయకులను గెలిపించుకుంటే అభివృద్ధి అనే మాట కాడ ఎంత చులకన అవుతామో జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించాలన్నారు. రాజకీయమన్నాక గెలుపోటములు సహజమని కానీ గెలుపు కోసం ఇంతటి వ్యయంతో కూడిన పైసను ఖర్చు చేయడం ఎన్నికల నియమాలకు పూర్తి విరుద్ధంతో పాటు ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనని అన్నారు. కేవలం ఒక్క నియోజకవర్గంతో రాష్ట్ర భవితత్వం తేలేదేమి లేదని తెలిసినప్పటికీ వాటిని గమనిస్తూ జూబ్లీహిల్స్ ప్రజలు నిజాయితీని బలపరచాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటింగ్‌లో పాల్గొని నిజాయితీని గెలిపించాలని కోరారు.

# ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ అకాల మరణం బాధాకరం...

**సాహితీ శిఖరం నేల కూలింది అందెశ్రీ కన్నుమూత దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ**
**కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాదులోని నివాసంలో ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. దీంతో కుటుంబ సభ్యులు గాంధీ హాస్పిటల్‌కి తరలించగా గుండెపోటుతో వైద్యులు నిర్ధారించినట్టు తెలిసిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే అందెశ్రీ రాష్ట్ర సాధనలో కోట్లాది ప్రజల గొంతుకై నిలిచారు ఆయన రాసిన "జయ జయహే తెలంగాణ"ను ప్రజాప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించిందని గుర్తు చేశారు. యావత్ తెలంగాణ ప్రజానీకం అందెశ్రీని మరువలేరని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు.

# భూకబ్జాదారుల బాంధవుడు ఎస్ఐ

**భూకబ్జాదారునికి రక్షణ కవచంలా క్యూ ఎస్ఐ**
**చీమ చిటిక్కుమంటే చాలు పోలీసులు వాలి పడుతున్నారు**
**పట్టాదారులను చిత్రహింసలు పెడుతున్న ఎస్ఐ**
**గజం భూమిలేనోళ్లకు రెండెకరాలు భూమి ధారాధత్వం చేస్తున్నారు**
**ఎస్ఐ బొజ్జ రవీందర్ దౌర్జన్యం ఇంకెంత కాలం?**
**పట్టాదారులను అక్రమ కేసులో ఇరికిస్తూ విపరీతంగా బెదిరిస్తున్నాడు**
**రోడ్డుమీద నడిచిన పోలీసులను పంపిస్తూ కేసులు కట్టిస్తున్నాడు**
**పట్టాదారులు ఇంట్లోకి వెళ్లి బయటకు రావాలంటేనే గజగజ వణుకుతున్నారు**



**వరంగల్, జై భీమ్ న్యూస్:**

కబ్జా భూమికి కాపలాదారుడిలా వ్యవహరిస్తున్న ఎస్ఐ బొజ్జ రవీందర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని భూమి హక్కులు కలిగిన బాధితులు సిపి సన్ ప్రీత్ సింగ్‌కు మొరపెట్టుకుంటున్నారు. పట్టాదారులు ఇంట్లోకి వెళ్లి బయటికి వెళ్లాలంటే ఎస్ఐ బెదిరింపులకు గజగజ వణుకుతున్నారని వేదన పడుతున్నారు. ఎస్ఐ వేధింపులతో పట్టాదారులు చావుగతిలో బాధపడుతున్నారు. ఇంత జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న పై అధికారుల తీరు పట్ల ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు తీవ్రమైన వ్యతిరేకతను కనబరుస్తున్నారు. ఎస్ఐ బెదిరింపులతో పట్టాదారులు ఎవరికైనా చెప్పుకోలేక లోలోపల మదనపడుతూ చివరకు పోలీస్ స్టేషన్‌లోనే "ఆత్మహత్య చేసుకుంటాము" అంటూ వాళ్ల బాధను పత్రికా సమక్షంలో గోడ వెళ్లగకుతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారి అడ్డదారులలో అక్రమ పద్ధతిలో కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సహకారం అందించడమే కాకుండా, భూమికి సంబంధించిన ఆధారాలను భూకబ్జాదారులకు అనుగుణంగా మలుస్తూ అన్ని తానై చక్కగా కబ్జా నిర్మాణాలను కట్టిస్తుండడం పట్టాదారులు ఏ మాత్రం తట్టుకోలేకపోతున్నారు. 15 ఏళ్లుగా ఇంత వ్యథ, ఇంత బాధ, ఇంత దుర్మార్గం ఎప్పుడూ జరగలేదని, కేవలం ఎస్ఐ బొజ్జ రవీందర్ రూపంలో పట్టాదారులు మానసిక వేదనలు, ఆర్థిక వేదనలు, శారీరిక వేదనలను అనుభవిస్తున్నారని కన్నీరు మున్నీరై పత్రికా యాజమాన్యాలకు మొరపెట్టుకుంటున్నారు. ప్రజా పాలనని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గింతటి దుర్మార్గమైన కబ్జాలను పోలీసు అధికారిచే దగ్గరుండి ప్రోత్సహించడం గమనిస్తుంటే, కబ్జాలలో ప్రజాప్రతినిధుల పాత్ర కూడా ఉన్నట్లుగా స్పష్టమవుతుందని పట్టాదారులు నెత్తినోరు బాదుకుంటున్నారు. చాటుమాటు రాజకీయాలు చేయడం కాదు గాని, ఇంత జబర్దస్తీగా ఇన్ని రకాల కేసులు పట్టాదారులపై కట్టినప్పుడు విచారణ ఆధారాలను ఎందుకు గోప్యంగా ఉంచుతున్నారంటూ ముస్లిం మహిళలు ఎస్ఐ బొజ్జ రవీందర్‌ను సూటిగా ప్రశ్నిస్తున్నారు. భూకబ్జాదారులపై ఆధారాలతో కూడిన పిటిషన్‌లు లెక్కకు మించి పోలీస్ స్టేషన్‌లో విన్నవించినప్పటికీ కనీసం వాళ్ళపై చర్యలు తీసుకోలేని అధికారి, అలాంటి భూకబ్జాదారులు 100 డయల్ కాల్స్ చేయగానే కానిస్టేబుల్‌లను పంపిస్తూ పట్టాదారులను బలవంతంగా లాక్కొస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పట్టాదారులు మదనపడుతూ బోరున విలపిస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు నిజాయితీని కనపరుస్తున్నామంటూనే భూపట్టాదారులైన ముస్లింలపై ఎస్ఐ బొజ్జ రవీందర్ చేసిన అన్ని కేసులను సమగ్ర విచారణ చేపట్టకుండా తనకే వత్తాసు పలుకుతున్నట్లుగా ఎస్ఐ వ్యవహార శైలి తెలుస్తుందని పట్టాదారులు అంటున్నారు. ఇన్ని పేపర్ రాతలు రాస్తున్నా ఏ మాత్రం పట్టింపు లేకుండా దర్జాగా కబ్జాలు చేయించడం కేవలం ఎస్ఐకే చెల్లుబాటు అవుతుందని పట్టాదారులు విలపిస్తున్నారు. ఇకనైనా తప్పు ఎవరిదో నిర్ధారించి కఠినమైన చర్యలు చేపట్టాలని పట్టాదారులు వేడుకుంటున్నారు. భూకబ్జాదారులపై కట్టాల్సిన కేసులను పట్టాదారులపై కట్టుతూ నిజాయితీని కనపరుస్తున్న ఎస్ఐ బొజ్జ రవీందర్ పోలీసు వృత్తికి మచ్చల మారి, ముస్లిం పట్టాదారులను కనీసం భూమిపైకి రాకుండా ఉక్కు పాదం మోపుతుండడం ఇదేక్కడి పోలీసింగ్, ఎవరికీ అంత చిక్కడం లేదని పట్టాదారులు వేదన పడుతున్నారు. మా భూమిపైకి మేము వస్తే ఎస్ఐకి జరిగే బాధ ఎందుకో పత్రిక ముఖంగా వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. మా సహనాన్ని, మా నెమ్మదితనాన్ని, మా ఓపికను, మా నిజాయితీని అసమర్థతగా భావిస్తూ ఎస్ఐ బొజ్జ రవీందర్ ఇలాగే వేధింపులకు గురి చేస్తే ఎస్ఐ రవీందర్ బాధను తట్టుకోలేక కుటుంబ సమేతంగా స్టేషన్ ముందు పురుగుల మందు తాగి చనిపోవడానికి కూడా వెనక్కాడమని పట్టాదారులు వాపోతున్నారు. ఇకనైనా పోలీస్ కమిషనర్ స్పందించి ఎస్ఐ బొజ్జ రవీందర్ పై విచారణ చేపట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని పట్టాదారులు వేడుకుంటున్నారు. భూకబ్జాదారుడైన బత్తిని శ్రీనివాసరావు అతని కుటుంబకులు అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్లను, కాంపౌండ్ గోడను ఫోటోలు తీసిన పట్టాదారుడైన మైనర్ అబ్బాయిని గుర్తించి సాయంత్రం ఇద్దరు కానిస్టేబుల్‌లను పంపించి అతని ఫోటో తీసుకొని బెదిరిస్తూ "కేసులో ఇరికిస్తాం, జాగ్రత్త" అంటూ తన వీర ప్రతాపం చూపెట్టడం క్రైమ్ సినిమాలను తలపిస్తున్నట్టు ఉందని, దానివల్ల మైనర్ బాలుడు విపరీతంగా ఏడుస్తున్నాడని పట్టాదారులు బాధపడుతున్నారు.

## సుజాత విద్యా నికేతన్‌లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే - 2025 కార్యక్రమం





**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని 66వ డివిజన్ కేంద్రంలో ఉన్న సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో సోమవారం పర్యావరణ మిత్ర ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే - 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుటోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం సంప్రదాయమని తెలిపారు. 2025 సంవత్సరానికి హ్యాండ్ వాషింగ్ డే నినాదం సరైన సమయంలో చేతి తొడుగులు - ఎల్లప్పుడూ చేతుల పరిశుభ్రతబీ మెరుగైన చేతుల పరిశుభ్రతే ఆరోగ్యానికి నిజమైన రక్షణ అని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ చేతుల పరిశుభ్రత ద్వారా సూక్ష్మజీవుల క్రాస్ ట్రాన్స్‌మిషన్, ఆసుపత్రి ఇన్ఫెక్షన్లు మరియు వృత్తిపరమైన అంటువ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వివరించారు. చేతుల పరిశుభ్రత ప్రాముఖ్యతను మొదటగా గుర్తించిన వ్యక్తి డాక్టర్ ఇగ్నాజ్ సెమెల్‌వీస్ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే మొదటగా 2008లో జరుపుకున్నారని, అప్పటి నుండి 70 దేశాలకు పైగా 120 మిలియన్లకు పైగా పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. చేతుల శుభ్రత వల్ల డయేరియా కేసులు 23-40, జీర్ణకోశ వ్యాధులు 29-57, శ్వాసకోశ వ్యాధులు 16-21 వరకు తగ్గాయని వివరించారు. కోవిడ్-19 సమయంలో చేతుల శుభ్రత ప్రాముఖ్యత ప్రపంచవ్యాప్తంగా తెలిసిందని, విద్యార్థులు భోజనం ముందు, తరువాత సబ్బుతో చేతులు కడుక్కోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేతుల పరిశుభ్రతపై వివిధ క్రాఫ్ట్, డ్రాయింగ్‌లు, ప్రాజెక్టులు ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు డెటాల్ సబ్బు మరియు లిక్విడ్‌తో చేతులను శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ. వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధాకుమారి, సబిహ బేగం, వై. అరుణ, సి. హెచ్. సంధ్య, జి. సంధ్య, సుచిత్ర, సుధారాణి, ప్రవళిక, దేవిక, సరిత, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజును స్వయంగా తన వేతనం ద్వారా చెల్లించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. మొత్తం రూ. 5,45,375 రూపాయలను మోదీ గిఫ్ట్ పేరుతో జిల్లాలోని 4,847 మంది టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజుల కోసం చెల్లించారు. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, నేత గుజ్జు శ్రీనివాస్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేంద్రమంత్రి బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా పరీక్ష రాయకుండా ఉండకూడదని సంకల్పించారు. అందుకే తన వేతన డబ్బుల ద్వారా ఈ ఫీజు మొత్తాన్ని చెల్లించారు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో చాలామంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే చెందినవారని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ సహాయం ఎంతో ఉపయుక్తమవుతుందని అన్నారు. కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించి, వారికి చేయూతనిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కు బిజెపి కరీంనగర్ జిల్లా తరపున ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ మహిళా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**ముఖ్య అతిథిగా హాజరైన ఫార్మసీ డీన్ ఆచార్య గాదే సమ్మయ్య**






**మహబూబాబాద్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ మహిళా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫార్మసీ కళాశాల డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య గాదే సమ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వానికి మహిళా ఫార్మసీ కళాశాల స్థాపనకు కృతజ్ఞతలు తెలుపుతూ, కొత్తగా చేరిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఫార్మసీ విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటరీ అఫైర్స్, క్వాలిటీ అష్యూరెన్స్, సాస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఆర్ %డ% డీ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, అనలిస్ట్, పాలిటెక్నిక్ లెక్చరర్, గ్రూప్స్, సివిల్ సర్వీసులు వంటి విభాగాల్లో విశాలమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఫార్మసీ విద్యార్థులు డాక్టర్లు, నర్సులు, పేషెంట్లు మరియు శానిటేషన్ విభాగం మధ్య వారధిగా పనిచేస్తారని, ఫార్మసిస్టు సేవలు భారతదేశానికి అత్యవసరమని అన్నారు. రైట్ మెడిసిన్ రైట్ పర్సన్‌కి, రైట్ టైంలో అందిస్తేనే రోగికి శ్రేయస్కరం అని సూచించారు. ప్రిస్క్రిప్షన్‌లో జరిగే తప్పిదాలను గుర్తించి నివారించగలిగేది ఫార్మసిస్టే అని, మందులపై సంపూర్ణ జ్ఞానం కలిగి ఉంటే పేషెంట్లకు కలిగే దుష్ప్రభావాలను తగ్గించవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధతో చదివి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు కోవిడ్-19, క్యాన్సర్, డయాబెటిస్, న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల మందుల అభివృద్ధిలో పోటీ పడుతున్నాయనీ, విద్యార్థులు కూడా ఈ రంగాల్లో పరిశోధన చేయాలని, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మకాలజీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులు తమ ఫార్మసిస్ట్ సర్టిఫికేట్‌ను కిరాయికి ఇవ్వకూడదని, అలా చేస్తే డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్‌కు భంగం కలుగుతుందని హెచ్చరించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు వాడడం ఆరోగ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్టు పాత్ర వెన్నెముక వంటిదని అన్నారు. తదుపరి తరం ఫార్మసీ విద్యార్థులు సైంటిఫిక్ దృక్పథంతో కొత్త మందులను కనుగొని, దేశాన్ని ఆరోగ్యవంతమైన భారతదేశంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ ఆఫ్ హానర్ డాక్టర్ రవి బాలాజీ ఫార్మసీ కాలేజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, డాక్టర్ కల్పన, డాక్టర్ అన్నపూర్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటన





**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఈరోజు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అసంక్రమిత వ్యాధుల, ల్యాబ్ టెస్టుల రికార్డులను పరిశీలించి, ప్రతి రికార్డును సమయానుకూలంగా అప్‌డేట్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. తదుపరి పుప్పాలగుట్ట ప్రాంతంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటి సర్వేలో పాల్గొని, గర్భిణీ స్త్రీల నమోదు, అసంక్రమిత వ్యాధుల నమోదును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య లక్ష్యాలను చేరుకునే దిశగా అన్ని కార్యక్రమాల రికార్డులను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. అలాగే, ప్రస్తుత కాలంలో మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, తీవ్రమైన నీళ్ల విరోచనాలు వంటి సంక్రమిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున, ప్రజలు దోమల పెరుగుదల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటించాలని, డెంగ్యూ వ్యాప్తి నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వేడి చేసి చల్లార్చిన నీరు, వేడి ఆహార పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి మేలని సూచించారు. ప్రజలలో ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విస్తృత ప్రచారం చేపట్టాలని, ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే సమీప వైద్య కేంద్రాల్లో తగిన పరీక్షలు, చికిత్సలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్ వైద్యాధికారి డాక్టర్ దిలీప్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాగృతి జనం బాట విజయవంతం హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి శ్రీశైలం

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కల్వకుంట్ల కవిత నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లా ప్రజానీకానికి, వివిధ వర్గాల ప్రజలకు, మేధావులకు, విద్యావంతులకు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్స్, విద్యార్థి సంఘాల నాయకులకు, ఉద్యోగస్తులకు, నిరుద్యోగులకు, కుల సంఘాల నాయకులకు, సబండ ప్రజానీకానికి, ప్రతి ఒక్కరికి, జాగృతి జనం బాటలో కదిలిన ప్రతి ఒక్క వ్యక్తికి, ధన్యవాదాలు తెలియజేశారు. కల్వకుంట్ల కవిత అనేక సమస్యలపైన ఈ రెండు రోజులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరుగుతూ ఆ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అదేవిధంగా జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వరంగల్, హన్మకొండ జిల్లా జాగృతి నాయకులకు, జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ నాయక్‌కి, అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌కి, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షులు మారుపల్లి మాధవికి, రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# యుడైస్ శిక్షణ కార్యక్రమం హసన్‌పర్తి మండలంలో విజయవంతంగా నిర్వహణ





**హసన్‌పర్తి, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

పాఠశాలల సమగ్ర సమాచారాన్ని యుడైస్‌లో పొందుపరచడం కోసం ఒకరోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు స్థానిక ఎస్పీఆర్ పాఠశాలలో నిర్వహించబడింది. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ మాట్లాడుతూ ు యుడైస్ం డేటా ఆధారంగానే ప్రభుత్వం విద్యా నాణ్యతకు సంబంధించిన ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తోంది. పాఠశాలల్లో మెరుగుపరచాల్సిన మౌలిక వసతులపై అంచనా వేయడానికి ఈ సమాచారం ఎంతో ఉపయోగపడుతుంది. అందువల్ల ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపాల్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని తమ పాఠశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని యుడైస్‌లోని డాటా క్యాప్చర్ ఫార్మాట్ (డీసీఎఫ్)లో ఖచ్చితంగా నమోదు చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, సంపత్, రవీందర్, రవికుమార్, ఆర్పీలు మరియు రిసోర్స్ టీచర్లు మధుకర్, శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

## గవిచర్ల గ్రామంలో రాజశ్రీ కోళ్ల పంపిణీ

### రైతులకు అదనపు ఆదాయం, పోషకాహార భద్రత



**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

పెరటి కోళ్ల పెంపకంతో గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని అరికట్టడమే కాకుండా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) మామునూరు ప్రధాన శాస్త్రవేత్త మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ బిందు మాధురి గారు తెలిపారు. సోమవారం పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో గవిచర్ల గ్రామంలోని సుమారు 130 మంది రైతులకు రాజశ్రీ పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మాధురి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ప్రధానంగా పిండి పదార్థాలతో కూడిన ఆహారమే తీసుకోవడం వల్ల ప్రోటీన్ లోపం అధికంగా కనిపిస్తోంది. గర్భిణీల్లో కూడా ప్రోటీన్ కొరత, ఎనీమియా వంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో, రాజశ్రీ కోళ్ల పెంపకం గ్రామీణ కుటుంబాలకు పోషకాహార భద్రతతో పాటు అదనపు ఆదాయానికి దోహదం చేస్తుంది, అని తెలిపారు. రాజశ్రీ కోళ్లకు అవసరమైన అన్ని వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన తర్వాతే పంపిణీ చేశారని, ఈ కోళ్లు మధ్యస్థ పరిమాణం, పొడవైన కాళ్లు, మంచి సహన శక్తి కలిగినవని వివరించారు. వీటి ద్వారా వచ్చిన గుడ్లను మరో కోడి పొదిగించడం ద్వారా కొత్త పిల్లలను పెంచుకోవచ్చుని, ప్రారంభ దశలో పది రోజులపాటు వేడి కాంతి (బల్బ్) కింద ఉంచితే వేగంగా ఎదుగుతాయని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పోషక విలువల మాంసాన్ని పొందడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. జె. సాయి కిరణ్, డా. సౌమ్య, డా. రాజు, డా. అరుణజ్యోతి పాల్గొని, పెరటి కోళ్ల పెంపకం పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు.

## భీమారం విద్యార్థినికి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం





**హన్మకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

టీసాట్, టీఎస్‌జీహెచ్‌ఎంఏ (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలలో భీమారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. హనుమకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ప్రాక్టీసింగ్ స్కూల్, లస్కర్ బజార్)లో సోమవారం జరిగిన పోటీలలో భీమారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఎస్. భవ్యశ్రీ వ్యాసరచన విభాగంలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే ఎనిమిదవ తరగతి విద్యార్థిని వి. అక్షిత వక్తృత్వ పోటీలలో జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చింది. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వీ. రమాదేవి, గైడ్ టీచర్ చైతన్యను ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస ప్రశంసించారు. ప్రథమ స్థానం సాధించిన భవ్యశ్రీకి ప్రాంతీయ సంయుక్త విద్యాశాఖ సంచాలకులు (ఆర్‌జేడీ) కె. సత్యనారాయణ రెడ్డి మెమెంటో మరియు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస మాట్లాడుతూ మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి పాఠశాల పేరును రాష్ట్రంలో నిలబెట్టాలని ఆశిస్తున్నాం, అని తెలిపారు. రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు ఈ నెల 13వ తేదీన నిర్వహించబడనున్నాయి.

## భారత్ సేవాశ్రమ సంఘ్ ఆధ్వర్యంలో మోంథా తుఫాన్ బాధితులకు సహాయ వస్తువుల పంపిణీ



**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

భారత సేవాశ్రమ సంఘ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతంలోని తుఫాన్ "మోంథా" ప్రభావిత ప్రజలకు సహాయక కార్యక్రమాన్ని ప్రారంభించింది. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బాధితులకు సహాయ వస్తువులు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఎన్ఎన్ నగర్, మైసయ్య నగర్ వరంగల్ మండలం ఎన్‌టీఆర్ నగర్, ఎస్సీ కాలనీ, ఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో తుఫాన్ బాధితులకు భారత సేవాశ్రమ సంఘ్ ద్వారా అవసరమైన వస్తువులు అందించడం అభినందనీయమని తెలిపారు. భారత సేవాశ్రమ సంఘ్ సెక్రటరీ స్వామి మునీశ్వరానంద గారు మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు 1000 టీ షర్ట్స్, 1000 చీరలు, 1000 ధోతీలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్‌డీఓ సుమా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ఏఓ విశ్వప్రసాద్, తహసీల్దార్లు ఇక్బాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో అండర్-14,17 స్విమ్మింగ్ పోటీలు విజయవంతంగా నిర్వహణ



**భూపాలపల్లి జిల్లా - నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

సింగరేణి స్విమ్మింగ్ పూల్‌లో సోమవారం అండర్-14 మరియు అండర్-17 బాల, బాలికల విభాగాలకు సంబంధించిన స్విమ్మింగ్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి లావుడియా జయపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా స్థానిక సీఐ కిరణ్, సింగరేణి స్పోర్ట్స్ ఆఫీసర్ పర్ష శ్రీనివాస్, అధ్యక్షులు శిరంగి రమేష్ పాల్గొన్నారు. ఈ పోటీలలో భూపాలపల్లి సహా ఆరు జిల్లాలకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో అండర్-14 విభాగం క్రీడాకారులు పెద్దపల్లిలో, అండర్-17 విభాగం క్రీడాకారులు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లావుడియా జయపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు టీ. రాజయ్య, మమత, సురేష్ సాంబమూర్తి, శ్రీకోటి, అన్వర్ పాషా, స్విమ్మింగ్ కోచ్ పాక శ్రీనివాస్, మదన్, జల్ది రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని కలెక్టర్ సూచన



**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**


జిల్లా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో అధికారులు మరింత చురుకుదనం ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూఓ రాజమణి లతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న కలెక్టర్, సంబంధిత శాఖాధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, పరిధిలో పరిష్కరించగలిగిన వాటిని వెంటనే పరిష్కరించాలి. పరిధికి సంబంధించినవి కాని అంశాలపై దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తెలుపుతూ సరైన సూచనలు ఇవ్వాలి అని సూచించారు. ఈ సందర్భంగా మొత్తం 165 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో భూ సమస్యలు 45, గృహ నిర్మాణ శాఖకు 15, కలెక్టరేట్ 15, జీడబ్ల్యూఎంసీ 8, పోలీసు శాఖకు 6, ఇతర శాఖలకు 76 దరఖాస్తులు నమోదయ్యాయి. వీటిని సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. తరువాత కలెక్టర్ మాట్లాడుతూ ు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, విద్యా ప్రమాణాలతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా పర్యవేక్షించాలి అన్నారు. అలాగే శుభ్రత, తాగునీటి సౌకర్యాలు, హాస్టల్ వాతావరణం మెరుగుపరిచే చర్యలు తీసుకోవాలి అని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో స్ఫూర్తి కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని పేర్కొంటూ, ఈ నెల 13వ తేదీన అన్ని ప్రభుత్వ మరియు ఆశ్రమ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు పాల్గొని విద్యార్థుల మానసిక దృఢత్వం పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ గణపతి, ఆర్‌డీఓ ఉమారాణి, వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు

**హన్మకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్‌కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డీఆర్‌డీఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్‌డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సీపీఓ సత్యనారాయణరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ హనుమకొండలో ప్రారంభం







**జే.ఎన్.ఎస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ)**

డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై, డైరెక్టర్ రిక్రూటింగ్, ఏ.ఆర్.ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్, వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్ మరియు మెడికల్ పరీక్షలను హనుమకొండ జే.ఎన్.ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు. ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన, క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు మరియు ఇతర గణ్యులు హాజరయ్యారు. సమగ్ర ఏర్పాట్లు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జే.ఎన్.ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్‌లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు మరియు 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా విధుల్లో ఉన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యుఎంసీ) నిరంతర శు భ్రతను నిర్ధారించింది. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్‌బాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. వేదిక మొత్తం లైటింగ్, జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. సైన్య సిబ్బందికి ఇండోర్ స్టేడియం మరియు యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి. అభ్యర్థుల కోసం తాగునీరు మరియు టెంట్ సదుపాయాలు కల్పించారు. వేదిక ప్రధాన ద్వారం, పరిసర ప్రాంతాల్లో కఠిన పోలీసు భద్రత అమలు చేశారు. ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశం అనుమతిస్తున్నారు. మార్షలింగ్ ఏరియాలో నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియ.. అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియాలో ప్రారంభమవుతుంది. అభ్యర్థులను రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోకి అనుమతించి, వారి సర్టిఫికెట్లు, ప్రవేశ పత్రాలు పరిశీలిస్తారు. వెరిఫికేషన్ అనంతరం %–% బార్‌కోడ్ రన్ బ్యాచ్ ఏరియా, ప్రమాణపత్రాల పరిశీలన అనంతరం అభ్యర్థులను అర్ధరాత్రి (12 గంటలకు) హ్యాండ్‌బాల్ కోర్ట్‌లో ఏర్పాటు చేసిన బార్‌కోడ్ ఏరియాకు తరలిస్తారు. అక్కడినుంచి రన్ బ్యాచ్ వెయిటింగ్ ఏరియాకు పంపించి, ఆ తర్వాత సింథటిక్ ట్రాక్‌లో రన్నింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ప్రతి బ్యాచ్‌లో 100 మంది అభ్యర్థులు పాల్గొని 1600 మీటర్ల (నాలుగు రౌండ్లు) దూరం పరిగెడతారు. ప్రదర్శన ఆధారంగా వర్గీకరణ: బ్యాచ్ (1): 5 నిమిషాలు 30 సెకన్లలోపు %–% 60 మార్కులు, బ్యాచ్ (2) 5:31%–%5:45 నిమిషాలు %–% 48 మార్కులు, బ్యాచ్ (3) 5:46%–%6:00 నిమిషాలు 36 మార్కులు, బ్యాచ్ (4) 6:01%–%6:15 నిమిషాలు 24 మార్కులు, అర్హత సాధించిన అభ్యర్థులు యూరిన్ డోపింగ్ టెస్ట్ తర్వాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్టులు %–% జిగ్‌జాగ్ రన్, చిన్–అప్స్, 9 అడుగుల డిచ్ జంప్ %–% అండర్‌గో అవుతారు. హైట్, వెయిట్, ఛెస్ట్ కొలతలు స్క్రీనింగ్ టీమ్ ఏ. (రెజ్లింగ్ హాల్), స్క్రీనింగ్ టీమ్ బి. వద్ద తీసుకుంటారు. ఇవన్నీ పూర్తైన తర్వాత అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి బాస్కెట్‌బాల్ కోర్ట్ వద్ద మెడికల్ పరీక్షలు ఎదుర్కొంటారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి, విజేతలకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేస్తారు.

**జిల్లా వారీ షెడ్యూల్: తేదీ జిల్లాలు అభ్యర్థులు**

నవంబర్ 10 ఆదిలాబాద్, వనపర్తి 794 (624 హాజరయ్యారు), నవంబర్ 11 నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి 800, నవంబర్ 12 కుమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 794, నవంబర్ 13 జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786, నవంబర్ 14 జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట, ఖమ్మం 791, నవంబర్ 16 వికారాబాద్, మెడ్చల్%–%మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ 793, నవంబర్ 17 నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800, నవంబర్ 18 మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781, నవంబర్ 19 సిద్ధిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817, నవంబర్ 20 జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800. ప్రతి రోజూ రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, మెడికల్ టెస్టులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆర్మీ అధికారులు తెలిపారు.

# లోక్ అదాలత్ డ్రంకెన్ డ్రైవింగ్, లైసెన్స్, మైనర్ డ్రైవింగ్ కేసులు తక్కువ జరిమానాతో పరిష్కారం

**కాజిపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకన్న**

**కాజీపేట, నవంబర్ 10 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజిపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు శుభవార్త. డ్రంకెన్ డ్రైవింగ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్ కేసులపై ఉన్నవారికి తక్కువ జరిమానాతో కేసులను పరిష్కరించుకునే అవకాశం లభించింది. ఈ మేరకు కాజిపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకన్న ప్రకటించారు. హనుమకొండ 2వ తరగతి కోర్టులో నవంబర్ 10 (సోమవారం) నుండి నవంబర్ 15 (శనివారం) వరకు ప్రత్యేక "లోక్ అదాలత్" నిర్వహించబడనున్నట్లు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ వెంకన్న వివరాల ప్రకారం ం డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్, మైనర్ డ్రైవింగ్ వంటి కేసుల్లో మీ వాహనం సీజ్ అయ్యి ఉంటే, లేదా కోర్టు విచారణలో ఉంటే, ఈ లోక్ అదాలత్‌లో హాజరై తక్కువ జరిమానాతో కేసును పూర్తిగా క్లోజ్ చేసుకోవచ్చు అని తెలిపారు.

**అవసరమైన పత్రాలు ఇలా తీసుకురావాలి...**

డ్రంకెన్ డ్రైవ్ కేసులు... ఆధార్ కార్డ్ జిరాక్స్ మరియు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు.

డ్రైవింగ్ లైసెన్స్ కేసులు.. ఆధార్ కార్డ్ మరియు మీ సేవ ద్వారా లైసెన్స్ దరఖాస్తు రశీదు.

మైనర్ డ్రైవింగ్ కేసులు – బర్త్ సర్టిఫికేట్ లేదా ఎస్.ఎస్.సి మెమో వంటి పుట్టిన తేదీ రుజువు పత్రాలు.

ఇన్‌స్పెక్టర్ వెంకన్న ప్రజలను ఉద్దేశించి ం ఈ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. తక్కువ జరిమానాతో కేసు ముగించుకోవడం మీకు, కుటుంబ సభ్యులకు లాభదాయకం అవుతుంది" అని సూచించారు.

**సంబంధిత సంప్రదింపు నంబర్లు..**

పి. వెంకన్న, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కాజిపేట్ ట్రాఫిక్ స్టేషన్ ం 8712685110, బి. కుమార్, కోర్ట్ పీసీ 8712544274. ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న ఈ లోక్ అదాలత్‌లో పాల్గొని కేసులను పరిష్కరించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## వరంగల్‌లో ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు 90 మందికి 88,700 జరిమానా

**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వాహనదారులపై పోలీసులు చర్యలు చేపట్టారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఎనిమిది మంది వాహనదారులను పట్టుకుని, వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. లక్ష్మీనారాయణ మొత్తం 3,200 జరిమానా విధించారు. అదేవిధంగా, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 82 మందిని పట్టుకుని, వారికి మొత్తం 85,500 జరిమానా విధించబడింది. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజలు రోడ్డు భద్రతను కాపాడుకునే విధంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కె. సుజాత సూచించారు.

# మహిళా సంఘాల భూమిని కాపాడాలని ధర్నా

**భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్**





**హన్మకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం మునిపల్లె గ్రామానికి చెందిన గ్రామైక్య డ్వాక్రా మహిళా సంఘ సభ్యులు తమకు కేటాయించిన భూములను రక్షించాలంటూ హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ నాయక్, మునిపల్లె గ్రామ అధ్యక్షులు నదునూరి కిషన్ మాట్లాడుతూ ం 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చింతగట్టు రెవెన్యూ గ్రామ శివారు సర్వే నంబర్లు 120బి మరియు 120సి/1లో మొత్తం 12 ఎకరాలు 30 గుంటల భూమిని మహిళా సంఘాలకు కేటాయించిందని తెలిపారు. అప్పటి ఎంఆర్ఓ సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించగా, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మోటార్ కరెంట్ పోల్స్ వేసి, ఆ భూమిని సాగు యోగ్యంగా మార్చినట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా మహిళా సంఘాలు కాస్తులో ఉన్నారని వివరించారు. అయితే, ఇటీవల చింతగట్టు గ్రామానికి చెందిన నదునూరి నాగరాజు అనే వ్యక్తి ఆ భూమిపై అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నించాడని వారు ఆరోపించారు. ఆయన భూమిలో ఉన్న విద్యుత్ మోటారు స్తంభాన్ని ధ్వంసం చేసి, చుట్టూ కంచె వేసి, మట్టిని తవ్వి అమ్ముకుంటున్నాడని తెలిపారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకొని భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, మహిళా సంఘాల భూమిని రక్షించాలంటూ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. అలాగే మహిళా సంఘ సభ్యులకు భూములపై పట్టా పాస్‌బుక్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మహిళా సంఘాల సభ్యులు నదునూరి సరోజన, స్వప్న, సులోచన, ఐలమ్మ, స్వరూప, సంధ్య, యమున తదితరులు పాల్గొన్నారు. మహిళా సంఘాలకు కేటాయించిన భూములను రక్షించాలంటూ జరిగిన ఈ ధర్నా హనుమకొండలో చర్చనీయాంశంగా మారింది. స్థానికులు కూడా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి మహిళా సంఘాలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో నిర్లక్ష్యం బహిర్గతం

**హసన్‌పర్తి, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల కేంద్రంలో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ఇప్పుడు నిర్లక్ష్యానికి నిలయంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకప్పుడు పరిశుభ్రంగా, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉన్న ఈ కేంద్రం ప్రస్తుతం దయనీయ పరిస్థితుల్లో కొనసాగుతోంది.

**సమాచార హక్కు చట్టం బోర్డు పాడై, పౌరులకు సమాచారం అందని స్థితి...**

ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ ఆక్ట్ – 2005) ప్రకారం స్పష్టంగా చదవదగిన బోర్డు ప్రదర్శించాలి. అయితే హసన్‌పర్తి ఆరోగ్య కేంద్రం ప్రవేశద్వారంలో ఉన్న ఆ బోర్డు వర్షాలు, తేమ, అధికారుల అజాగ్రత్త కారణంగా పూర్తిగా పాడైపోయి ఉంది. దానిపై ఉన్న వివరాలు మసకబారడంతో పౌరులు ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడం కష్టమైంది. ఇది సమాచార హక్కు చట్టానికి వ్యతిరేకంగా ఉన్న నిర్లక్ష్యం అని స్థానికులు మండిపడుతున్నారు. కేంద్రం ప్రాంగణం మొత్తం తేమతో కప్పబడి ఉంది. పైకప్పు నుండి నీరు కారడం, గోడలపై పచ్చదుమ్ము, మచ్చలు పెరగడం కేంద్రం శుభ్రత లోపాన్ని సూచిస్తున్నాయి. రోజూ రోగులు, గర్భిణీలు, చిన్నపిల్లలు వచ్చే స్థలమైన ఈ కేంద్రంలో ఇలాంటి పరిస్థితులు ఆరోగ్యపరమైన ముప్పుకు దారితీస్తాయి అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**వికలాంగుల కోసం సౌకర్యం ఉన్నా, నిర్వహణ లోపం...** ప్రవేశద్వారంలో వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన ర్యాంప్ ఉన్నప్పటికీ, దాని చుట్టూ జారిపడే ప్రమాదం ఉండేలా తడిగా ఉంది. కొన్ని చోట్ల పైపులు తెగిపోవడంతో నీరు నిల్వ అవుతోంది. ఇది నిర్వహణలోపాన్ని మరింత స్పష్టం చేస్తోంది.

**ప్రజల డిమాండ్....**

స్థానికులు మాట్లాడుతూ మా మండలంలోని ఈ ఆరోగ్య కేంద్రం వందలాది మందికి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తుంది. అయినప్పటికీ అధికారులు పరిశీలనకు రావడం చాలా అరుదు. గోడలు పాడైపోయినా, బోర్డులు చెదిరిపోయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది ప్రజల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం" అని తెలిపారు. పౌర సమాజ ప్రతినిధులు, గ్రామస్తులు కలిసి హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆధునికంగా, పరిశుభ్రంగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనే పేరుకు తగిన విధంగా ఈ కేంద్రం ప్రజా ఆరోగ్య పరిరక్షణలో ఆదర్శంగా నిలవాలంటే, సంబంధిత ఆరోగ్య విభాగ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు కీలకమైన వైద్య సేవలను అందిస్తున్నప్పటికీ, నిర్వహణలోని నిర్లక్ష్యం, సమాచార హక్కు చట్టం బోర్డు పాడైపోవడం ప్రభుత్వ బాధ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజా ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ఈ అంశంపై అధికారుల సత్వర చర్య అవసరం.



జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# పూలే విగ్రహ పునఃప్రతిష్ఠాపనకు అడ్డంకులు ఎవరి వల్ల మహాత్మా మన్నించు! కేడల ప్రసాద్






**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్):**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం కరీమాబాద్ గ్రామంలో అక్టోబర్ 21న కొంతమంది దుండగులు మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి ఇప్పటికీ పునఃప్రతిష్ఠాపన జరగకపోవడంపై అఖిల భారత మహాత్మ జ్యోతిబా పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పూలే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రకులాల స్త్రీల ఆరాధ్యుడు, సమానత్వం, విద్య, హక్కుల సాధనకు మార్గదర్శకుడని పేర్కొన్నారు. విగ్రహ ధ్వంసం అత్యంత అమానుషమని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్వయంగురువైన మహాత్మ పూలే విగ్రహాన్ని అవమానపరిచే ప్రయత్నం సమాజాన్ని కలవరపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్వంసం తర్వాత అన్ని కుల సంఘాల నాయకులు, అఖిలపక్ష కమిటీలు నిరసనలు చేపట్టగా, స్థానిక బీసీ నాయకుడు సంఘీభావం తెలుపుతూ పునఃప్రతిష్ఠకు అయ్యే అన్ని ఖర్చులు స్వయంగా భరిస్తానని ముందుకు వచ్చాడని గుర్తుచేశారు. అకాల వర్షాలు, ఆటుపోట్లు కారణంగా కొంత ఆలస్యం జరిగినా, ఇప్పటికీ పునఃప్రతిష్ఠాపన చేపట్టకపోవడం ఆశ్చర్యమని కేడల ప్రసాద్ అన్నారు. దర్గా పీఠాధిపతులు, ముస్లిం సోదరులు కూడా పక్కన స్థలం కేటాయించారు. అయినప్పటికీ నిర్మాణం మొదలుపెట్టకపోవడం అనుమానాలకు తావిస్తోందని ప్రశ్నించారు. మహాత్మ పూలే విగ్రహ పునఃప్రతిష్ఠను ఎవరు అడ్డుకుంటున్నారనే ప్రశ్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఇతర కుల సంఘాల్లో చర్చకు దారితీస్తోందని వ్యాఖ్యానించారు. కాబట్టి, అన్ని వర్గాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల పునఃప్రతిష్ఠాపనకు కదం తొక్కాలని, సమాజ సమానత్వానికి ప్రతీకలైన ఈ మహనీయుల స్మారకాలు త్వరగా నెలకొల్పాలని పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

## ప్రముఖ రచయిత అందెశ్రీ (64) కన్నుమూత



**హైదరాబాద్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణ గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత, ప్రముఖ కవి, గేయరచయిత అందెశ్రీ (అసలు పేరు: అందె ఎల్లయ్య) ఇవాళ ఉదయం ఇంట్లో కుప్పకూలి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 64 సంవత్సరాల వయస్సులో ఆయన మరణానికి తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక లోకాలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. 1961 జూలై 18న సిద్దిపేట జిల్లా రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన అశువు కవిత్వం, సామాజిక స్పృహ కలిగిన రచనలకు ఎంతో పేరుగాంచారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రూ.1 కోటి పురస్కారం అందించిన అందెశ్రీకి కాకతీయ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్, 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథీ కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్‌నాయక్ పురస్కారం తదితరాలు లభించాయి. 2006లో 'గంగ' సినిమాకు ఆయనకు నంది పురస్కారం వేగవంతం చేయబడింది. అందెశ్రీకి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఉదయం 7:25కి వైద్యులు మరణం ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీజేపీ నాయకులు తదితరులు ఆయన మరణాన్ని దిగ్భ్రాంతిగా భావించి సంతాపం తెలిపారు.

## హైదరాబాద్‌లో 'డిజిటల్ అరెస్ట్' మోసం.. వృద్ధుడిని బెదిరించి రూ.51 లక్షల స్వాహా!



**హైదరాబాద్, నవంబర్ 10 (జై భీమ్ క్రైమ్ న్యూస్):**

హైదరాబాద్‌లో 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త పంథా తొడుగుతున్నారు. శ్రీనగర్ కాలనీకి చెందిన 78 ఏళ్ల రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి నుంచి రూ.51 లక్షలు దోచుకున్నారు. బాంబు పేలుళ్ల కేసులో ఇరికిస్తామని బెదిరించి, వీడియో కాల్‌ల ద్వారా బాధితుడిని బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా చేసి డబ్బు వసూలు చేశారు. నగరంలో ఈ వారంలో ఇది రెండో అతిపెద్ద సైబర్ మోసం. అసలు ఏమి జరిగిందంటే: బాధితుడికి కొన్ని రోజుల క్రితం అపరిచిత నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ముంబై క్రైమ్ బ్రాంచ్ ఏసీపీ అని పరిచయం చేసుకున్నాడు. బాధితుడి మొబైల్ సిమ్ కార్డు బాంబు పేలుళ్లు, కిడ్నాప్ కేసుల్లో ఉపయోగించారని, అతని పేరుపై ఇతరులు మరికొన్ని సిమ్‌లు తీసుకున్నారని, మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నాయని సీబీఐ పేరుతో భయపెట్టారు. వీడియో కాల్ చేసి 'డిజిటల్ అరెస్ట్'లో ఉంచి, ఎవరితోనూ మాట్లాడకుండా, బ్యాంకు వివరాలు తీసుకుని 95% డబ్బు బదిలీ చేయమని ఒత్తిడి చేశారు. దర్యాప్తు తర్వాత డబ్బు తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. భయంతో రూ.51 లక్షలు బదిలీ చేశాడు. పోలీసులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఇటువంటి మోసాలకు ఎవరైనా గురైతే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు ఏర్పాట్లు పూర్తయ్యాయి

**హైదరాబాద్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం ఉదయం ప్రారంభమయ్యే పోలింగ్ సజావుగా సాగేందుకు ఎన్నికల సంఘం సమగ్ర ప్రణాళికలు రూపొందించింది. యూసఫ్‌గూడలోని డీఆర్‌సీ సెంటర్‌లో ఎన్నికల అధికారులు ఈవీఎంలను పంపిణీ చేసి, పోలింగ్ కేంద్రాల వివరాలను సిబ్బందికి కేటాయించారు. సాయంత్రానికి మొత్తం సిబ్బంది తమ కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా చర్యలను సమీక్షిస్తూ, పోలింగ్ రోజున డ్రోన్ల సాయంతో సెక్యూరిటీ మానిటరింగ్ చేపడతామని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి ఒక్క పోలింగ్ ఏజెంట్ పాస్ మాత్రమే జారీ చేసినట్లు తెలిపారు. అత్యంత ప్రాముఖ్యమైన ఈ ఉపఎన్నికలో ప్రతి దశను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరగాలని అధికారులు స్పష్టం చేశారు.



## జాగృతి జనం బాట విజయవంతం

వరంగల్ ప్రజలకు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం ధన్యవాదాలు



**హనుమకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు రోజులపాటు నిర్వహించిన జాగృతి జనం బాట కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం పత్రికా ప్రకటనలో మాట్లాడారు. జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజానీకానికి, వివిధ వర్గాల ప్రజలకు, మేధావులకు, విద్యావంతులకు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లకు, విద్యార్థి సంఘాల నాయకులకు, ఉద్యోగస్తులకు, నిరుద్యోగులకు, కుల సంఘాల నాయకులకు, సబండ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ, కల్వకుంట్ల కవిత ప్రజల మధ్యకు వెళ్లి అనేక సమస్యలను పరిశీలించారు. వరంగల్ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ప్రజల సహకారంతో కార్యక్రమం విజయవంతం కావడం జాగృతి సంస్థ బలాన్ని, ప్రజల విశ్వాసాన్ని మరోసారి చాటింది" అని అన్నారు. అదేవిధంగా, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా జాగృతి నాయకులు, జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ నాయక్, అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మారుపల్లి మాధవి, రాష్ట్ర స్థాయి నాయకులందరికీ కూడా కృతజ్ఞతలు తెలిపారు. జాగృతి జనం బాట కార్యక్రమం ప్రజా సమస్యలకు స్వరంగా నిలుస్తూ సమాజ మార్పుకు మార్గదర్శకమవుతుందని డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం విశ్వాసం వ్యక్తం చేశారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హొదా కల్పించాలి : ఈర్ల కుమార్

డీసీఐవీ జెండా ఆవిష్కరణ

**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**



దళిత క్రైస్తవులకు ఎస్సీ హొదా కల్పించాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక (డీసీఐవీ) వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ పోచమ్మ మైదానంలోని కెమిస్ట్రీ భవనంలో డీసీఐవీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దళిత క్రైస్తవ హక్కుల నగారా మోగిద్దాం అనే పాటను లింగాల ఇమ్మానియేల్ ఆలపించగా, ఆ పాటల సీడీని ఈర్ల కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈర్ల కుమార్ మాట్లాడుతూ ు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ మత స్వేచ్ఛ కల్పించారని, ప్రతి భారతీయుడు తాను కోరుకున్న మతాన్ని స్వీకరించవచ్చని గుర్తు చేశారు. అయితే ఓసీ, బీసీ, ఎస్టీ వర్గాల వారు క్రైస్తవ మతం స్వీకరించినా వారి కుల హొదా మారదని, కానీ దళితులు క్రైస్తవ మతంలోకి మారితే మాత్రం ఎస్సీ రిజర్వేషన్ కోల్పోయి బీసీ (సీ) కేటగిరీలోకి మారడం అన్యాయమని అన్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ వివక్షను సరిదిద్దాలని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హొదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ, ఎస్సీగా ఉన్నవారు క్రైస్తవ మతం స్వీకరించగానే బీసీ (సీ)గా చూపడం రాజ్యాంగ విరుద్ధం. మీ పోరాటం న్యాయమైనది. కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము అండగా ఉంటాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్యవేదిక నాయకులు, దైవ సేవకులు కాకిలేటి అబ్రహం, సుక్క రాజు, ఇసంపెల్లి అబ్రహం, ఎర్ర ఏలీయా, కనకం కర్ణాకర్, జన్ను ప్రభాకర్, ఫ్రాంక్లిన్ సుధాకర్, మదాసి బిక్షపతి, లింగాల ఇమ్మానియేల్, సందేల లాజర్, సింగారపు సునీల్, కొడవటి రవి, మాతంగి రాజు, ఇమ్మడి సంజీవ్, పొలపాక సీతయ్య, సిలువేరు చిన్న, కోంఢ్ర రాజు, మరుపట్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధికి మహార్దశ

రేవూరి ప్రకాశ్ రెడ్డి






**పరకాల, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్):**

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం కొత్తగట్టు, గుడెప్పాడ్, హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికలపేట, కామారం, ఆత్మకూరు, అగ్రంపహాడ్, చౌళ్ళపల్లి గ్రామాల్లో రూ.1.60 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు (సి.ఆర్.ఆర్. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో) శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, మలకపేట గ్రామ శివారులోని వాగును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గ్రామానికి నాణ్యమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు నిజమైన అభివృద్ధి మహార్దశ చేరుకుంటాయని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం, ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించారని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే లక్ష్యమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో దోచుకుని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ.500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి తదితర పథకాలు పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్ శీలం రమేష్‌ను పరామర్శించారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం






### ప్రభుత్వ చర్యలు

**హనుమకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

2025 వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 1,640 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదని, వీటిని తక్షణమే ఓపెన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్‌మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనాతో అవసరమైన వాహనాలు, ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ చరిత్రలోనే మొదటిసారి ఒకే సీజన్‌లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా 10 లక్షల ఎకరాల పంట నష్టపోయిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరిగేలా చూడాలని, రైతులకు ఉపశమనం కల్పించాలని ఆదేశించారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదని విచారం వ్యక్తం చేశారు. పత్తి, ధాన్యం పంటలను ఆరబెట్టి నిర్ణీత తేమ శాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్తే రైతులకు ఇబ్బందులు ఉండవని సూచించారు. రైతుల సౌకర్యార్థం సమీపంలోని జిన్నింగ్ మిల్లులకు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిపించాలని ఆదేశించారు. సీఎస్ కే. రామకృష్ణారావు మాట్లాడుతూ, నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పీడీ డీఆర్‌డీఓ మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండీ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ‘ది ప్రైడ్ ఆఫ్ ఇండియా’ అవార్డు అందుకున్న జర్నలిస్ట్ డోంగ్రీ రవీందర్

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (జై భీమ్ న్యూస్)**

జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు, అది ఒక పోరాటం. ఆ పోరాటం ప్రజల కోసం, వారి న్యాయం కోసం, వారి స్వరం అధికారుల చెవిలో పడేలా చేయడానికే. అలాంటి తపనతో పని చేస్తున్న టీఆర్ నైన్ టీవీ సిర్పూర్ (టీ) డివిజన్ రిపోర్టర్ డోంగ్రీ రవీందర్, తన కలం ద్వారా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) మండలానికి చెందిన డోంగ్రీ రవీందర్, కష్టాల్లో ఉన్న ప్రజలకు ధైర్యం ఇస్తారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి, అధికారుల నిర్లిప్తత అన్నింటినీ వెలుగులోకి తెచ్చి ప్రజల కోసం పోరాడారు. ఆయన ప్రతి వార్త ప్రజల వేదనను, ప్రతి లైన్‌లో సమాజం కోసం ఆరాటాన్ని ప్రతిబింబిస్తుంది.

**‘ది ప్రైడ్ ఆఫ్ ఇండియా’ అవార్డు.. సత్యానికి దక్కిన గౌరవం**

సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన ‘ది ప్రైడ్ ఆఫ్ ఇండియా’ అవార్డు లభించింది. ఈ అవార్డును హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఘనమైన కార్యక్రమంలో అందజేశారు. ఈ వేడుకను ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించారు. వేదికపై ప్రముఖ జ్యోతిష్యుడు దైవజ్ఞ శర్మ, వల్లూరి ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ శ్రీనివాసరాజు, ప్రగతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. వేదికపైకి రవీందర్ అడుగుపెట్టిన క్షణం సభలో చప్పట్లు మార్మోగాయి. ఒక సాధారణ గ్రామం నుంచి ప్రజల కోసం గొంతెత్తి గౌరవం పొందిన జర్నలిస్టు.. అది అందరికీ గర్వకారణం.

**ప్రజల వాణి వినిపించడమే నా కర్తవ్యం.. డోంగ్రీ రవీందర్..**

అవార్డు స్వీకరించిన అనంతరం రవీందర్ మాట్లాడుతూ, “ఈ అవార్డు నాకు గర్వకారణం మాత్రమే కాదు, ఇది బాధ్యత కూడా. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం నా కర్తవ్యం. ఈ గుర్తింపు నాకు మరింత శక్తిని, ప్రేరణను ఇచ్చింది. ప్రజల న్యాయం కోసం నా కలం ఎప్పటికీ ఆగదు” అని అన్నారు. ఆయన మాటల్లో కనిపించిన నిబద్ధత, నిశ్చయమే ప్రజల విశ్వాసానికి మూలం. తనకు లభించిన గౌరవాన్ని ప్రజల పట్ల కృతజ్ఞతగా అంకితం చేశారు.




**బాధితుల ఆశగా, నిరుపేదల బలంగా మారిన కలం..**

డోంగ్రీ రవీందర్ రాసిన ప్రతి కథనం ఒక పేద మనిషి ఆశను, ఒక గ్రామం వేదనను, ఒక సమస్య పరిష్కారాన్ని సూచిస్తుంది. తన రిపోర్టుల వల్ల ఎంతో మంది ప్రజలకు న్యాయం లభించింది. అధికారులను కదిలించి పరిష్కారం సాధించే వరకు ఆయన పోరాటం ఆగదు. రేషన్ అక్రమ రవాణా, ఇసుక మాఫియా, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, రెవెన్యూ అవినీతి, పల్లె ప్రకృతి వనాల నిర్లక్ష్యం ఏ అంశమైనా ఆయన దృష్టికి వస్తే అది ప్రజా చర్చగా మారుతుంది. అధికారులు కదిలేంత సూటిగా, నిజాయితీతో ఆయన వార్తలు ఉండటమే ఆయన బలం. డివిజన్ స్థాయి రిపోర్టర్‌గా మొదలైన ఆయన ప్రయాణం రాష్ట్ర గౌరవానికి చేరుకుంది. అది కేవలం వ్యక్తిగత విజయం కాదు, నిజమైన జర్నలిజానికి దక్కిన గౌరవం. ప్రజల పక్షాన నిలబడి, సత్యం కోసం నడిచిన ప్రతి అడుగు ఇప్పుడు ఆదర్శంగా మారింది.

**ప్రజల హృదయాల్లో నిలిచిన పేరు..**

ప్రజల వాణిగా, బలహీనుల బలంగా, న్యాయం కోసం నిర్భయంగా మాట్లాడే వ్యక్తిగా డోంగ్రీ రవీందర్ గుర్తింపు పొందారు. ఆయన కలం భయపడదు, నిజం కోసం మాత్రమే రాస్తుంది.

**అవార్డులు ముగింపు కాదు.. ప్రారంభం..**

‘ది ప్రైడ్ ఆఫ్ ఇండియా’ అవార్డు రవీందర్‌కు లభించడం ఒక కొత్త దశకు నాంది. ఇది కేవలం ఆయనకు దక్కిన గౌరవం కాదు, ప్రజల న్యాయ పోరాటానికి దక్కిన గుర్తింపు. ఇంకా ఎన్నో అవినీతి కేసులు బయటకు తీయాలి, ఇంకా ఎన్నో బాధితుల గొంతులు వినిపించాలి. ఆ కర్తవ్యం కోసం ఆయన కలం ఇంకా బలంగా నడుస్తుంది.

**ప్రజల హృదయాలను తాకిన జర్నలిస్టుకు వందనం..**

జర్నలిజం అంటే నిబద్ధత, సత్యం, ధైర్యం ఇవన్నీ డోంగ్రీ రవీందర్ వ్యక్తిత్వంలో ఒదిగిపోయాయి. ఆయన ప్రతి కథనం సమాజానికి కళ్లు తెరిపిస్తుంది. ఆయన పని మనందరికీ స్ఫూర్తి, ఆయన కలం ప్రజల ఆశ. టీఆర్ నైన్ టీవీ జర్నలిస్టు డోంగ్రీ రవీందర్‌కు హృదయపూర్వక అభినందనలు. ప్రజల న్యాయం కోసం చేసే ప్రయాణం ఎప్పటికీ ఆగకూడదు. సత్యం బలం, సమాజం మార్గం, ప్రజల న్యాయం మీ లక్ష్యం కావాలి.

# ఎంజీఎం ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని డిమాండ్

### ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా. తిరునహరి శేషు

**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

ఉత్తర తెలంగాణ ప్రజలకు వైద్య సేవలు అందించే ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ఎంజీఎం హాస్పిటల్‌లో సౌకర్యాలు తక్షణమే మెరుగుపరచాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విజ్ఞప్తి చేశారు. హనుమకొండలో ఎంజీఎం సూపరింటెండెంట్‌ను ఆయన చాంబర్‌లో కలిసిన సందర్భంగా మాట్లాడుతూ, పేద రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పత్రికల్లో వచ్చిన కథనాలు ఆసుపత్రి పరిస్థితులపై తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయని తెలిపారు. డాక్టర్ శేషు మాట్లాడుతూ, ఎంజీఎం హాస్పిటల్‌లో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది కొరత ఉందని, ల్యాబ్ సదుపాయాలు, టెక్నీషియన్ సేవలు, అవసరమైన మందులు పూర్తిగా అందుబాటులో లేవని తెలిపారు. దీంతో రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కొంతమంది ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడం, అవినీతి ఆరోపణలు రావడం వల్ల ఎంజీఎం ఆసుపత్రి ప్రతిష్ఠ దెబ్బతింటోందని తెలిపారు. ఏర్పడిన సమస్యలను సూపరింటెండెంట్ చొరవ తీసుకొని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కలెక్టర్ చొరవ తీసుకొని ఎంజీఎం డెవలప్‌మెంట్ కౌన్సిల్ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్, విజయ్ కుమార్, కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే ఏ సంస్థల్లో లేని విధంగా సింగరేణి ఉద్యోగుల సంక్షేమానికి శ్రీకారం

### 300 కోట్లతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం
### హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు ప్రారంభం




**హైదరాబాద్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

సింగరేణి ఉద్యోగుల సంక్షేమం కోసం ఇప్పటివరకు దేశంలోని ఏ సంస్థలోనూ లేని విధంగా పలు కార్యక్రమాలకు సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) శ్రీకారం చుట్టింది. ఉద్యోగుల గృహనిర్మాణానికి 300 కోట్ల రూపాయల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతుండగా, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు దిశగా చర్యలు ప్రారంభించినట్లు సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సోమవారం జరిగిన గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు రంగంలో పోటీని ఎదుర్కొనేందుకు ధరలను తగ్గించామని, అందువల్ల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అత్యవసరమని తెలిపారు. ఉద్యోగులు పూర్తి పని గంటలను సద్వినియోగం చేస్తూ యంత్రాలను వినియోగిస్తేనే సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించగలమని బలరామ్ స్పష్టం చేశారు. విధులకు గైర్హాజరు అయ్యే ఉద్యోగులు క్రమశిక్షణ పాటించాలని, భద్రతా ప్రమాణాలు, నాణ్యత పెంపు దిశగా కృషి చేయాలని సూచించారు. సింగరేణి భవిష్యత్తు దృష్ట్యా రానున్న రోజుల్లో దేశంలోని 10 రాష్ట్రాల్లో కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 5,000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యంతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ, అంతర్జాతీయ ఖనిజ అన్వేషణకు సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ అనే సంస్థలను స్థాపించనున్నట్లు తెలిపారు.

**ఉద్యోగుల సంక్షేమం కోసం విస్తృత ప్రణాళికలు..**

సీఎండీ బలరామ్ మాట్లాడుతూ, గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి ప్రాంతాల్లో విశాలమైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. త్వరలో గోదావరిఖనిలో ఆధునిక క్యాథ్‌ల్యాబ్‌ను ప్రారంభిస్తామని, హైదరాబాద్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. ఉద్యోగుల పిల్లలకు ఉత్తమ విద్య అందించేందుకు రామగుండం-2 ఏరియాలో సీబీఎస్‌ఈ స్కూల్ ప్రారంభించామని, మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

**యూనియన్ నాయకుల ప్రశంసలు..**

ఈ సమావేశంలో పాల్గొన్న యూనియన్ గౌరవాధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సింగరేణిని అంతర్జాతీయ స్థాయి కంపెనీగా తీర్చిదిద్దుతున్న సీఎండీ బలరామ్ దూరదృష్టికి అభినందనలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెంలో క్యాథ్‌ల్యాబ్, థర్మల్ ప్లాంట్, ఇల్లందులో కొత్త ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు స్వాగతం పలికారు. డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (పీ అండ్ పీ), ఎం. తిరుమలరావు (ఈ అండ్ ఎం), జీఎంలు టి. శ్రీనివాస్, పీఎం కవితా నాయుడు తదితరులు పాల్గొన్నారు. కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ తదితరులు వివిధ ఏరియాల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. బలరామ్ స్పందిస్తూ, సమస్యలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజా కవి, తెలంగాణ గీతం రచయిత అందేశ్రీ మరణం పట్ల సంతాపం

### డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ.. ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర గీతం ‘జయ జయహే తెలంగాణ’ రచయిత, ప్రముఖ కవి అందేశ్రీ కన్నుమూయడం అత్యంత బాధాకరం. పీడిత, నిరుపేద ప్రజల కోసం తన కలం ద్వారా పోరాడిన ఆయన సాహిత్యం ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. ఆయన మరణం తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక రంగాలకు పూడ్చలేని లోటు. అందేశ్రీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన కృషి, సాహిత్య సేవ ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తాయని డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ, ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

# ఘనంగా శ్రీ భద్రకాళి దేవస్థానంలో కార్తీక దీపోత్సవం

**వరంగల్, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**



హనుమకొండలోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో సోమవారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ప్రిన్సిపాల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు, కమిషనర్, దేవాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఉత్సవాల ప్రారంభంలో భద్రేశ్వర స్వామి వారికి అసంఖ్యాక రుద్రాక్షలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక మాసంలో దీపోత్సవం చూడటానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు, కర్ణాటక సంగీత కచేరీలు భక్తులను అలరించాయి. భద్రకాళి ఆలయ ప్రాంగణం దీపాలతో, పూలతో సుందరంగా అలంకరించబడింది. దేవాలయాన్ని సందర్శించిన మహిళా భక్తులకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి రమణ సునీత మహిళలకు వాయినములు అందజేశారు. ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో కిక్కిరిశాయి. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి శ్రీనివాస సేవా ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొని భక్తి సాంస్కృతిక వాతావరణాన్ని మరింత శోభాయమానం చేశారు. కార్తీక దీపోత్సవం విజయవంతంగా ముగియడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. పార్కుల నామరూపాలు మార్చేస్తున్నారు

# తెలంగాణ మహిళా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కళాశాలలో ఓరియంటేషన్ ప్రోగ్రాం ముఖ్యఅతిథిగా ఆచార్య గాదే సమ్మయ్య





**జై భీమ్ న్యూస్ (మహబూబాబాద్)**

ఈరోజు తెలంగాణ మహిళా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫార్మసీ కళాశాల మహబూబాబాద్‌లో ముఖ్యఅతిథిగా హాజరైన ఫార్మసీ కళాశాల డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య విద్యార్థినులు, విద్యార్థులను ఉద్దేశించి మొదటగా తెలంగాణ ప్రభుత్వానికి సోషల్ వెల్ఫేర్ మహిళా ఫార్మసీ కళాశాలను స్థాపించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కొత్తగా చేరిన విద్యార్థినులు, విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ఈ విధంగా ప్రసంగించారు. ఫార్మసీ పూర్తిచేసిన విద్యార్థినులు, విద్యార్థులకు క్లినికల్ రీసెర్చ్ ఆర్గనైజేషన్, రెగ్యులేటరీ అఫైర్స్, క్వాలిటీ అష్యూరెన్స్, ఎస్ఏఎస్, మానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ, మరియు ఫార్మసిస్ట్‌గా డ్రగ్ ఇన్‌స్పెక్టర్, అనలిస్ట్, పాలిటెక్నిక్ లెక్చరర్, గ్రూప్స్ సివిల్ సర్వీస్ వంటి వివిధ కోర్సులలో కూడా మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. ఫార్మసీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థినులు, విద్యార్థులు డాక్టర్‌కు పేషెంట్లకు, నర్సులకు శానిటేషన్‌కు వారధిగా పని చేస్తారని, క్లినికల్ ఫార్మసిస్ట్ సేవలు భారతదేశానికి అవసరమని తెలిపారు. అదేవిధంగా రైట్ మెడిసిన్ రైట్ పర్సన్‌కు, రైట్ టైం లో అందించినచో మంచి ఫలితం ఉంటుందని, మరియు వాటి యొక్క పనితీరును అవి కలిగించే ఫలితాలను, దుష్ఫలితాలను వివరించారు. ప్రిస్క్రిప్షన్ ద్వారా ఎదురయ్యే తప్పిదాలు ఎలా గుర్తుపట్టాలి మరియు ఆ తప్పిదాలు జరగకుండా ఉండాలంటే మందులపైన ఫార్మసిస్టుకు సంపూర్ణమైన జ్ఞానాన్ని కలిగి ఉండాలని, అలా కలిగి ఉన్నచో పేషెంటు పైన వచ్చే దుష్ఫలితాలను అరికట్టవచ్చని అవి ఏలా అరికట్టాలో వివరంగా, చక్కగా విద్యార్థినులు, విద్యార్థులకు వివరించారు. ఫార్మసీ విద్యార్థినులు, విద్యార్థుల యొక్క సేవ పేషెంట్ల పట్ల ప్రత్యేకమైనదని కొనియాడారు. ఫార్మసీ విద్యార్థినులు, విద్యార్థులు మందుల పట్ల సంపూర్ణ జ్ఞానం కలిగి ఉంటారని, ఆ జ్ఞానం ద్వారా సంపూర్ణవంతమైన ఆరోగ్యవంతమైన భారతదేశాన్ని నిర్మించవచ్చని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణ, సత్ప్రవర్తన గురించి ఎలా కష్టపడి చదువాలో తెలుపుతూ వ్యాఖ్యానించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని ఆకాంక్షించారు. విద్యార్థినులు, విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. విద్యార్థులకు తమ అభినందనలు తెలిపారు. డీన్ ఆచార్య గాదే సమ్మయ్య మాట్లాడుతూ ప్రపంచ దేశాలు కోవిడ్-19, క్యాన్సర్, డయాబెటిస్, న్యూరో డిజెనరేటివ్ వ్యాధులకు మందులను కనుగొనే విషయంలో పోటీ పడుతున్నాయని, అందులో మీరు కూడా భాగస్వాములు కావాలని, సైంటిఫిక్ విధానాన్ని అలవర్చుకొని కొత్త మందులు కనుక్కోవాలని ముఖ్యంగా టెక్స్ట్ బుక్స్ చదివే విధానాన్ని మరియు ప్రాక్టికల్స్ చేసే విధానాన్ని శ్రద్ధతో అలవర్చుకోవాలని, ప్రజలకు విచక్షణ జ్ఞానంతో ఆంటీ బ్యాక్టీరియల్, కార్డియోవాస్కులర్, ఆంటీ క్యాన్సర్, ఆంటీ డయాబెటిక్ మందులు వాడే విధానాన్ని తెలియజేయాలని తెలిపారు. కొత్త మందులు కనుక్కోవాలి అంటే మొదటగా ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మకాగ్నసీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీలలో ప్రావీణ్యం కలిగిన వారు కనుగొనిన తర్వాత ఫార్మకాలజిస్ట్ ఫేస్ వన్ టు ఫేస్ ఫోర్ క్లినికల్ ట్రయల్స్ చేసిన తర్వాత, ఫార్మాస్యూటిక్స్ లో పరిజ్ఞానం కలిగిన వ్యక్తి ఇంజక్షన్, టాబ్లెట్, క్యాప్సూల్స్, సిరప్ వివిధ రూపాలలో తయారుచేసిన తర్వాత ల్యాబ్ నుండి మార్కెట్ కి వస్తుందని తెలిపారు. ఫార్మసీ విద్యార్థినులు, విద్యార్థులు రీసెర్చ్ చేస్తున్న సమయంలో డాక్యుమెంటేషన్, సైంటిఫిక్ ఎవిడెన్స్‌ను రికార్డ్ మరియు వాలిడేషన్ రూపాలలో పొందుపరచాలని, నమ్మకమైన మరియు పారదర్శకమైన రీసెర్చ్ అప్రోచ్ ను కలిగి ఉండాలని పిల్లలను ఉద్దేశించి తెలిపారు. ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థినులు, విద్యార్థులు తమ అమూల్యమైన ఫార్మసిస్ట్ సర్టిఫికెట్ ను కిరాయికి వద్దని, కిరాయికి ఇవ్వడం వల్ల డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ కు భంగం అవుతుందని తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్టును గౌరవించడం, డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ లేకుండా మరియు ఫార్మసిస్టు సూచనలు లేకుండా మందులు వాడినచో ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి తప్పనిసరిగా ఫార్మసిస్టు, డాక్టర్ చేత చూపించబడిన మందులు వాడాలని తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్ట్ యొక్క పాత్ర వెన్నుపూస వంటిదని వ్యాఖ్యానించారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన అనవసరంగా మరియు మోతాదుకు మించి మందులను వాడొద్దని ప్రజలకు ఈ వేడుకల ద్వారా సూచించారు. అదేవిధంగా ప్రతి విద్యార్థి, విద్యార్థిని సైంటిఫిక్ విధానాన్ని అలవర్చుకొని కొత్త మందులు కనుగొనడంలో నిమగ్నం కావాలని, ఫార్మసిస్టుకు విశాలమైన మందులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఫార్మసీ విద్యార్థులు రిటైల్ హోల్ సేల్ రంగంలో, మానుఫ్యాక్చరింగ్ రంగంలో ముందుకు కొనసాగాలని, ఫార్మసిస్టుకు పేషెంట్ కు పరోక్ష సంబంధం ఉంటుందని, డాక్టర్ కు పేషెంట్ కు ప్రత్యక్ష సంబంధం ఉంటుందని విదేశాల మాదిరిగా ఫార్మసిస్టు, డాక్టర్ కలిసి ప్రజల ఆరోగ్య సంరక్షణలో పని చేస్తే భారతదేశంలో సంపూర్ణమైన ఆరోగ్యం కలిగిన సమాజాన్ని నిర్మించవచ్చని విద్యార్థులకు తెలిపారు. ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో గెస్ట్ ఆఫ్ హానర్ డాక్టర్ రవి బాలాజీ ఫార్మసీ కాలేజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, డాక్టర్ కల్పన, డాక్టర్ అన్నపూర్ణ, ఇతర అధ్యాపకులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా కవి అందేశ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు - పి.డి.ఎస్.యు.




**హనుమకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

ప్రజా కవి, రచయిత, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక, రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందేశ్రీ అకాల మరణం తెలంగాణ సమాజానికి, ప్రజా సాహిత్యోద్యమానికి తీరని లోటని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష తెలిపారు. సోమవారం పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద డాక్టర్ అందేశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వి. కావ్య, పి. అనూష మాట్లాడుతూ... డాక్టర్ అందేశ్రీ రచనలు, గేయాలు తెలంగాణ మట్టి మనుషుల్లో చైతన్యాన్ని నింపాయని, తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో ఆయన సృజనాత్మక శక్తి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. "జై బోలో తెలంగాణ, జన గర్జనల జడివాన, మాయమై పోతున్నడమ్మా మనిషన్నవాడు, జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" వంటి గేయాలు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రజల ఐక్యతకు అడ్డుగా మారిన కుల, మత, ఆర్థిక అసమానతలపై అందేశ్రీ తన కలంతో, గళంతో పోరాడిన ప్రజా కవిగా నిలిచారని వారు అన్నారు. సమాజాన్ని చైతన్యవంతం చేసే సమయంలోనే ఆయన మృతి చెందడం తెలంగాణ విద్యార్థి లోకానికి, సమాజానికి, ఉద్యమకారులకు తీవ్ర విషాదం కలిగించిందని తెలిపారు. డాక్టర్ అందేశ్రీ కుటుంబానికి పి.డి.ఎస్.యు. తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కె.యు. ఉపాధ్యక్షులు పృథ్వీ రాజ్, శ్రీజ, సహాయ కార్యదర్శులు గణేష్, లోకేష్, సాధన, కోశాధికారి కె. సంగీత, నాయకులు అనిల్, చారి, రచన, భార్గవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

**అరెస్టు కారణం లిఖితపూర్వకంగా తప్పనిసరి**



**న్యూ ఢిల్లీ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

దేశ సర్వోన్నత న్యాయస్థానం పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు మరింత బలమైన రక్షణ కల్పించే విధంగా ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. ఇకపై ఎవరినైనా పోలీసులు అరెస్టు చేసినప్పుడు, ఆ అరెస్టుకు గల కారణాలను లిఖితపూర్వకంగా, నిందితుడికి అర్థమయ్యే భాషలో తెలియజేయడం తప్పనిసరి అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ప్రకటించింది. రాజ్యాంగంలోని అధికరణం 22(1) ప్రకారం అరెస్టు చేసిన వ్యక్తికి సాధ్యమైనంత త్వరగా అరెస్టు కారణాలను తెలియజేయాలనే నిబంధనను ఈ తీర్పు బలంగా సమర్థించింది. జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ 52 పేజీల తీర్పులో పేర్కొంటూ, ఇది కేవలం లాంఛనప్రాయ ప్రక్రియ కాదు, పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక రక్షణ" అని వ్యాఖ్యానించారు. నిందితుడు తనపై మోపిన ఆరోపణల స్వభావం తెలుసుకోవడం ద్వారా తగిన న్యాయ సహాయం పొందగలడని, తన రక్షణను సమర్థంగా వినియోగించుకోగలడని కోర్టు తెలిపింది.

**రిమాండ్‌కు రెండు గంటల ముందు లిఖితపూర్వక కారణం తప్పనిసరి..**

సాధారణంగా అరెస్టు సమయంలోనే లిఖితపూర్వక కారణాలు ఇవ్వాలి. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో అది సాధ్యంకాకపోతే, రిమాండ్ కోసం నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరు పరచే ముందు కనీసం రెండు గంటల ముందుగానైనా లిఖితపూర్వక కారణాలను అందజేయాలి అని ధర్మాసనం పేర్కొంది. ఈ నిబంధనను పాటించడంలో విఫలమైతే, ఆ అరెస్టు మరియు రిమాండ్ చట్టవిరుద్ధంగా పరిగణించే అవకాశం ఉందని హెచ్చరించింది.

**కేసు నేపథ్యం..**

ఈ తీర్పు 2024లో ముంబయిలో జరిగిన బీఎండబ్ల్యూ హిట్ అండ్ రన్ కేసులో నిందితుడు మిహిర్ రాజేశ్ షా దాఖలు చేసిన అప్పీలుపై వెలువడింది. తన అరెస్టుకు గల కారణాలను రాతపూర్వకంగా తెలియజేయలేదని షా చేసిన వాదనపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు, అతని వాదనను సమర్థిస్తూ ఈ చారిత్రాత్మక తీర్పును ప్రకటించింది.

**రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు..**

ఈ తీర్పు అమలు కోసం సుప్రీంకోర్టు రిజిస్ట్రీ, అన్ని హైకోర్టుల రిజిస్ట్రార్ జనరల్స్‌కు, అలాగే అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్య కార్యదర్శులకు తీర్పు ప్రతులను పంపాలని ధర్మాసనం ఆదేశించింది.

## ఈ నెల 12 నుంచి ఎంజీఎం హాస్పిటల్‌లో స్పెషల్ సదరన్ క్యాంపులు ప్రారంభం

**హన్మకొండ, నవంబర్ 10 (జై భీమ్ న్యూస్)**

జిల్లా ప్రజలకు వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలన్న లక్ష్యంతో ఎంజీఎం హాస్పిటల్‌లో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక సదరన్ క్యాంపులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్నేహా శబరీష్ తెలిపారు. ఆస్పత్రిలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు ఈ సదరన్ క్యాంపులో పాల్గొని పలు వ్యాధులపై నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నారని ఆమె తెలిపారు. అవసరమైన వైద్య సిబ్బంది, పరికరాలు, ఔషధాలు సకాలంలో అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. ఈ ప్రత్యేక క్యాంపుల ద్వారా సామాన్య ప్రజలకు ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక పరీక్షలు, నిపుణుల సలహాలు, అవసరమైతే ల్యాబ్ టెస్టులు, చిన్న శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. క్యాంపులో సేవలు పొందదలచిన వారు ముందుగా మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి అని కలెక్టర్ సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే సేవలు అందించబడతాయని, వాక్-ఇన్ పేషెంట్లకు అవకాశాలు పరిమితమని తెలిపారు. క్యాంపుల సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో శుభ్రత, పార్కింగ్, వేటింగ్ ఏరియాలు, నీటి సరఫరా వంటి సౌకర్యాల ఏర్పాట్లు చేసినట్లు వైద్య అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యేక వైద్య బృందం కూడా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందడమే మా లక్ష్యం. ఎంజీఎం హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలందరికీ సమగ్ర వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ నెల (నవంబర్ 12 నుంచి 15 వరకు), స్థలం ఎంజీఎం హాస్పిటల్, హనుమకొండ, సమయం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, బుకింగ్ విధానం మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో స్లాట్ రిజిస్ట్రేషన్. ఈ సదరన్ క్యాంపులు ద్వారా ప్రజలకు సమగ్ర వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు, అవసరమైన చికిత్సలు ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.




## ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తుచేశారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామని, అందెశ్రీతో కలిసి పంచుకున్న ఆలోచనలు, ఆయనతో ఉన్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ... ఆయన మరణం పట్ల ముఖ్యమంత్రి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధనలో, జాతిని జాగృతం చేయడంలో ఆయన చేసిన కృషి చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

